నేటి దినపత్రిక

# సూర్య

17వ వసంతంలోకి

www.suryaa.com

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

ఆదివారం 31, డిసెంబర్ 2023 పేజీలు - 8




## పేద విధ్యార్ధులను ఆదుకోవడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

మునుగోడు, మేజర్‌న్యూస్ : పేద విధ్యార్ధులను ఆదుకోవడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం అని కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నిం టి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొంపెల్లి, పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే సుమారు 100 మంది విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో కస్తూరి ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు సమ్మిడి నవీన్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా నలుగురు అరెస్ట్, రిమాండ్ ?

- పట్టుబడ్డ నలుగురు మూట సభ్యులు
- రెండు కేజీల 600 గ్రాములు స్వాధీనం
- ప్రజలకే ఫ్రెండ్లీ పోలీస్, నిందితులకు కాదు
- గంజాయి, డ్రగ్స్ సమాచారం ఇవ్వండి
- దేవరకొండ డిఎస్పి గిరిబాబు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గత కొంతకాలంగా గంజాయిని విక్రయిస్తున్న మూటను కొండమల్లేపల్లి పోలీసులు సీఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐ వీరబాబు పర్యవేక్షణలో అదుపులోకి తీసుకొని వారి దగ్గర ఉన్న సుమారు రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు దేవరకొండ డి.ఎస్.పి గిరిబాబు తెలిపారు. శనివారం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అరెస్టు చేసిన నిందితులను సమావేశంలో నిందితులు వడ్లకొండ సిద్ధార్థ్, అందువుల రమేష్ కుమార్, కాలూరి ఆంజనేయులు ప్రవేశపెట్టి చూపారు. పూర్తి వివరాలకు వెళితే డిఎస్పి గిరిబాబు తెలిపిన వివరాలు ప్రకారం గంజాయి కొండమల్లేపల్లి పట్టణంలో విక్రయిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ గంజాయిని నివారించుటకు ప్రత్యేకంగా మూడు టీంలు ఏర్పాటు చేయగా మా అనుమానం ప్రకారం హైదరాబాదు నుండి మాచర్లకు చెందిన వ్యక్తి చల్ల శివనాగరాజు కొండమల్లేపల్లి బస్ స్టాండ్‌లో దిగి తన దగ్గర ఉన్న గంజాయి ప్యాకెట్లను కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన వడ్లకొండ సిద్ధార్థ్, అందుగుల రమేష్ కుమార్, కాలూరి ఆంజనేయులు వ్యక్తులకు ఇస్తుండగా అప్పటికే అక్కడ మాటువేసి ఉన్న పోలీస్ టీం గుర్తించి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. వీరినీ విచారించి గంజాయిని తాగడానికి కొనుగోలు చేసే వారిని సైతం లిస్ట్ తయారు చేశామని వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని, అవసరమైతే వారి తల్లిదండ్రులకు సైతం కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఈ కేసును విచారించవలసిన అవసరం ఉందని అసలైన నిందితులను సైతం గుర్తించాల్సి ఉందని అన్నారు. గంజాయి కేసులో నిందితులను చాకచక్యంగా మాటి కాసి పట్టుకునందుకు నల్గొండ ఎస్పీ అపూర్వరావు టీమ్ ఎస్ఐ వీరబాబు, ఐడి పార్టీ కానిస్టేబుల్స్ హెము నాయక్, నాగరాజు, గురువారెడ్డిను ప్రత్యేకంగా అభినందించారని, రివార్డ్ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారని దేవరకొండ డిఎస్పి గిరిబాబు, కొండమల్లేపల్లి సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ ప్రజలకు, బాధితులకు మాత్రమే కానీ నిందితులకు కాదు అన్నారు. నిందితుల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పి గిరిబాబుతో పాటు కొండమల్లేపల్లి సీఐ రాఘవేందర్ రెడ్డి, నాంపల్లి సీఐ నవీన్ కుమార్, కొండమల్లేపల్లి ఎస్ఐ వీరబాబు, గుడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి, ఐడి పార్టీ కానిస్టేబుల్స్ హెము నాయక్ నాగరాజు, గురువారెడ్డి ఇతర కానిస్టేబుల్స్ ఉన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ

# ట్రస్మా సంఘానికి రాజీనామా

### సహాకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు

### యానాల ప్రభాకర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత 30 సంవత్సరాల నుండి ట్రస్మాలో కొనసాగుతూ వివిధ బాధ్యతలలో సమర్థవంతంగా పనిచేయడానికి సహకరించిన ప్రతి వ్యవహర్తకు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ఉపాధ్యాయ సంఘాలకు, విద్యార్థి సంఘాలకు, ప్రజా సంఘాలకు, పత్రికా విలేకరులకు, ట్రస్మా సంఘ నాయకులు ఇతర సిబ్బందికి కృతజ్ఞతాభివందనాలు యానాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మిగతా 2లో

# నల్లగొండలో సాయి బేకరీ పై ఫుడ్ ఇన్స్‌పెక్టర్ తనిఖీ

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### పలు అనుమానిత ఆహరపు శాంపిల్స్ సేకరించి లాబ్‌కు పంపిన ఫుడ్ ఇన్స్‌పెక్టర్

*నల్లగొండ జిల్లా అర్బన్ న్యూస్*

నల్లగొండ జిల్లా లో శుక్రవారం ఒక వినియోగదారుడు చేసి ఫిర్యాదు మేరకు పిజ్జా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా దార్వాసన వచ్చే పిజ్జా ఇచ్చారు అని ఫిర్యాదు మేరకు శనివారం నల్లగొండ ప్రకాశం బజారు లోని సాయి బేకరి మీద నల్లగొండ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ పి. స్వాతి తన సిబ్బంది తో కలిసి దాడి చేశారు. అక్కడ ఆహార పదార్థాలు తయారు చేసే కిచెన్ లోపల అపరిశుభ్రంగా ఉంది అని దానిని శుభ్రంగా ఉంచుకోవాలి అని వారిని హెచ్చరించారు. పలు అనుమానిత శాంపిల్స్ ని తీసుకొని ల్యాబ్ కి పంపివ్వడం జరుగుతుందని వాటి రిపోర్టు ఫలితం ఆధారంగా అది కల్తీ అని తేలితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారికి నోటీసులు అందజేసినట్లు ఆమె అన్నారు. అలాగే ఎవరైనా ఆహారం కల్తీ చేసినట్లు మా దృష్టికి వస్తే వారి మీద చర్యలు తీసుకుంటామని క ల్తీ లేని ఆహారం అందరికి అందించాలని ఆమె కోరారు.

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విజయోత్సవ ర్యాలీ

వివరాలు 8లో

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి

### ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

*నల్లగొండ జిల్లా బ్యూరో*



ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ నమోదు సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులకు సూచించారు. శనివారం తిప్పర్తి మండలం గడ్డికొండారం, వెంకటాద్రి పాలెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమమును ఇంచార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి దరఖాస్తులు ఏ విధంగా పూరించి ఇస్తున్నారు, దరఖాస్తులు రిజిస్టర్ లలో ఏ విధంగా నమోదు చేస్తున్నారు అని పరిశీలించి సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తుకు తప్పని సరిగా రసీదు అందజేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం 5గ్యారెంటీ కార్యక్రమం ద్వారా లబ్దిపొందటానికి దరఖాస్తులో అన్ని వివరాలు సరిగ్గా నింపాలని అన్నారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకం, చేయూత పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతినెల 2500 ఆర్థిక సహాయం, రూ. 500లకు గ్యాస్ సిలిండర్ కు దరఖాస్తు చేసుకోవడానికి గ్యాస్ కనెక్షన్ నెంబర్, సరఫరా చేస్తున్న కంపెనీ పేరు, సంవత్సరానికి వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ ల సంఖ్య రాసి ఎదురుగా టిక్ చేయాలని సూచించారు. రైతుభరోసా పథకం కింద రైతులకు ప్రతిఏటా ఎకరానికి రూపాయలు 15000 ఆర్థిక సాయం కు రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నెంబర్, సాగు చేస్తున్న భూమి వివరాలు, సర్వే నెంబర్ విస్తీర్ణం, వ్యవసాయ కూలీలకు ఏటా 12000 రూపాయలు అందించేందుకు ఉపాధి హామీ కార్డు నెంబర్ వివరాలు దరఖాస్తులు పూరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని అర్హులైన కుటుంబానికి ఇంటినిర్మాణానికి ఆర్థిక సాయం, అమరవీరులు, ఉద్యమకారులకు మిగతా 2లో

సూర్య



# ప్రజా పాలనలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

## డిఎండబ్ల్యూఓ జగదీశ్వర్ రెడ్డి...



చివ్వెంల, మేజర్‌న్యూస్‌: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల దరఖాస్తుల ఫారాల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని ప్రజాపాలన కేంద్రం డిఎండబ్ల్యూఓ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పాండ్యా నాయక్ తండ, రాజు తండ, జగన్ తండ, వాల్యా తండ, గ్రామాల్లో మూడవరోజు రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఆరు పథకాల దరఖాస్తు ఫారాల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను నింపలేని పరిస్థితిలో ఉంటే తమ సిబ్బంది స్వయంగా వారికి సలహాలు, సూచనలు ఇస్తూ దరఖాస్తులను నింపి పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కేంద్రానికి వికలాంగులు వస్తే వారి కోసం ప్రత్యేకంగా వీల్ చైర్‌ను కూడా అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. కేంద్రం వద్ద ఎలాంటి తోపులాటలు జరగకుండా చివ్వెంట పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో లక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ, ఎంపీఓ టి. గోపి, ఏపీవో ఇరుగు నాగయ్య, సర్పంచులు ధరవత్ భిక్షం నాయక్, ధరవత్ భద్రు నాయక్, శిరీష వీరన్న, ఎంపీటీసీ వాసుదేవ్ రావు, కరెంటు ఏ.ఈ. మల్లయ్య పాల్గొన్నారు.

# జియో పెట్రోల్ బంక్ ప్రారంభం



చివ్వెంల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బండమీద చందుపట్ల శివారులో నూతనంగా ఏర్పాటుచేసిన జియో(బి.పి) పెట్రోల్ బంకును శనివారం జియో యాజమాన్యం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు స్థానిక ప్రజా ప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బంకు నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# “నిరీక్షణ గాస్పల్ చర్చి”వద్ద 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

## – పిన్నింటి స్టాన్లీ

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని బంజారాహిల్స్‌లో ఉన్న నిరీక్షణ గాస్పల్ చర్చి వద్ద శనివారం సిసిఓసి కమీటికి 2024 నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరించి సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు మాటలాడుతు నూతన సంవత్సరంలో అంత మంచిగానే ప్రజలందరకు జరగాలని కోరారు.



# భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలి : ఎస్ఎఫ్ఐ

## ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జండా ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, నరేష్



తిరుమలగిరి (సాగర్), మేజర్‌న్యూస్‌: తెలంగాణ రాష్ట్రంలో ఉనటువంటి విద్యార్థులు సమరయోధుడు భగత్ సింగ్‌ను పూర్తిగా ఉద్యమాలకు సిద్ధం కావాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జుసాగర్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 54 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుమలగిరి మండల కేందంలో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాలు గల జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 కేరళ రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని అప్పటినుండి ఇప్పటి వరకు గత 54 ఏళ్లుగా దేశ విద్యారంగ పరిరక్షణకు విద్యార్థుల హక్కుల కొరకు ఈ దేశంలోని ప్రజాస్వామిక శక్తులకు చేయూత నివ్వడానికి నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. అలాగే దేశంలో ఉన్నటువంటి విద్యార్థులను ఏకం చేసి విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడాన్ని ఎస్ఎఫ్ఐ తన భుజస్కందాల మీద వేసుకుందని అన్నారు. దానికి అనుగుణంగానే దేశంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్ఎఫ్ ఐ తన గళాన్ని కలాన్ని..ఎప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వాల మీద గళం ఎత్తుతుందని అన్నారు. అదే విధంగా దేశానికి స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లు అయిన కనీసం తిండి లేని కూడు గుడ్డకు కరువైన పేదలు ఓవైపు నుంటే కోట్లాది కోట్లు పెంట జమైనట్టు పెట్టుబడుదారులకు సంపద రోజురోజుకు పెరుగుతుందని ఇంత ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా లేవని అన్నారు. అందుకే ఈ దేశ ంలో సమానత్వాన్ని సాధించడం కొరకే ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందన్నారు. సమ సమాజ నిర్మాణానికి ఈ దేశ స్వతంత్రానికై లౌకిక దేశంగా ఏర్పడడానికి తమ ప్రాణాలు లెక్కచేయకుండా విద్యార్థి ఉద్యమాన్ని నడిపిన అమరవీరులను తలుచుకొని నేటి తరం యువత భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వాళ్ళ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపి, బ్రమ్మం, ధనుష్, సంపత్, శివ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా సంఘానికి రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

గత మూడు దశాబ్దాలుగా పాఠశాల నిర్వహిస్తూ, ట్రస్మ సంఘ బాధ్యతలతో, నిస్వార్థంగా, రాజకీయ లబ్ధి ఆశించకుండా, వ్యాపార కోణం లేకుండా పనిచేశానని, ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే మనస్ఫూర్తిగా క్షమించాలని తెలియజేశారు. కొన్ని కారణాలవల్ల ట్రస్మా సంఘానికి రాజీనామా చేస్తూ, ఇప్పటివరకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇక ముందుకూడా ఇదే సహకారాన్ని అందించాలని కోరారు. ట్రస్మా సంఘము ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను అందులో ముఖ్యంగా విద్యా సదస్సులు, ఉపాధ్యాయులకు సన్మానాలు, పదవ తరగతిలో అత్యుత్తమైన విద్యార్థులకు అవార్డులు, 100% ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులకు అవార్డులు, జిల్లా సైన్స్ ఫెయిర్ లో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులతో పాటు ట్రస్మా సంఘ బాధ్యులకు సమానంగా గౌరవం, రక్తదాన శిబిరాలు, అవయవ దాన ప్రమాణ స్వీకారాలు, అనుకోని సంఘటన ద్వారా కీర్తిశేషులు అయినటువంటి వ్యవహర్తలకు, ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయ సహకారాలు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 500 రోజులు ఘనంగా నివాళులు అర్పించడం, జ్యోతిరావు పూలే, విగ్రహాలకు పూలమాలలు వేసి సదస్సులు నిర్వహించి రానున్న తరాలకు అవగాహన కల్పించడం, మహాత్మా గాంధీ వేషధారణలో నల్లగొండ జిల్లాను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, డిసిఈబిలో ప్రాతినిధ్యం, 10 సంవత్సరాలకు గుర్తింపు కొరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో తీసుకురావడానికి కృషి, పెంచిన డిసిఈ బి ఫీజులను మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సహకారంతో తగ్గించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రైవేటు విద్యాసంస్థల ప్రధాన పాత్ర, పదవ తరగతి పరీక్షల పై అవగాహన సదస్సుల నిర్వహణ, ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. నాకు, నా కుటుంబానికి జరిగిన ఇబ్బందులలో ట్రస్మా బాధ్యులు ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని పెంపొందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్మా సంఘం ద్వారా ఇప్పటివరకు సేవలందించడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, తన యొక్క రాజీనామాను రాష్ట్ర బాధ్యులు ఆమోదించాలని కోరారు.

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి

(మొదటిపేజీ తరువాయి)

250 చదరపు గజాల ఇంటిస్థలం కోసం అమరవీరుల పేరు, అమరులైన సంవత్సరం, ఎఫ్ఐఆర్ నెంబర్, డెత్ సర్టిఫికెట్ వివరాలు నమోదు చేయలని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారైతే సంబంధిత ఎఫ్ఐఆర్ నెంబర్, జైలుకు వెళ్లినచో జైలు పేరు, స్థలం, శిక్ష్ల సంబంధిత వివరాలను నమోదు చేయాలని అన్నారు. గృహజ్యోతి పథకం కింద కుటుంబానికి ప్రతినెలా200 యూనిట్ల ఉచిత విద్యుత్తు కోసం నెలసరి విద్యుత్ వినియోగం యూనిట్ లసంఖ్య, గృహ వినియోగ విద్యుత్ మీటర్ కనెక్షన్ సంఖ్య వివరాలు నమోదు చేయాలని తెలిపారు. చేయూత పథకం కింద నెలకు 4 వేల రూపాయల పింఛన్‌కు వృద్ధాప్య, గీత కార్మికులు, డయాలసిస్ బాధితులు, బీడీ కార్మికుల జీవనభృతి, ఒంటరి మహిళ జీవనభృతి, వితంతు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, ఫైలేరియా బాధితులు, బీడీ టేకే దారు జీవనభృతి కోసం ఆయా బాక్సులలో ఎదురుగా టిక్ చేయాలని, దివ్యాంగులు 6 వేల రూపాలయల పంఛన్ పొందేందుకు దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ నెంబర్ నమోదు చేయాలని, ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వారైతే దరఖాస్తు చేయనవసరం లేదని తెలిపారు. దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడం తో పాటు వారికి సహకారాన్ని అందించాలని సూచించారు. దరఖాస్తు కేంద్రాల వద్ద దివ్యాంగులు వృద్ధులు,మహిళల కొరకు కౌంటర్లను ఏర్పాటు చేయాలని, షామియానా, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు దరఖాస్తులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్‌డిఓ రవి, పంచాయితీ రాజ్ ఈ ఈ భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ గ్రామ ఆధ్వర్యంలో చిల్పకుంట్ల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో ఇందిరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు విడుదల చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రం నుండి చిల్పకుంట్ల మీదిగా సంగెం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు.రైతాంగానికి వెంటనే రుణమాఫీ చేయాలని కోరారు. రైతులందరికీ రైతు బంధు డబ్బులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీంలను అర్హులైన పేదలందరికీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తొట్ల లింగయ్య, బత్తుల సోమయ్య, బొజ్జ శ్రీను, గజ్జల కృష్ణారెడ్డి, కుసు సైదులు, బాలగాని సోమయ్య, కుసు బాలకృష్ణ, తొట్ల హరీష్, ఎల్లంల నరేష్, ఊసు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేయవద్దు

## నూతన సంవత్సరాన్ని ప్రశాంతంగా జరుపుకోండి

## సీఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐ వీరబాబు



కొండమల్లెపల్లి, మేజర్‌న్యూస్ : పోలీసులు ప్రజలకు ఫ్రెండ్లీగా ఉంటారు కానీ అక్రమ వ్యాపారాలు చేసే వారికి ఇసుక దందా నడిపే వారికి నిందితుల పట్ల కఠినంగా ఉంటారని కొండమల్లేపల్లి సిఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐ వీరబాబు తెలి పారు. 31 ఫస్ట్ డిసెంబర్‌ను, జనవరి ఫస్ట్ 2024 నూతన సంవత్సరాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అలజడులు, బైక్ రేసింగ్‌లకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయన్నారు. దేవరకొండ, చందంపేట మండలాల నుండి కొండమల్లేపల్లి మండలానికి అక్రమంగా ఇసుక ట్రాక్టర్లు తీసుకువస్తున్నారని, ఈ అక్రమ వ్యాపారం చేసే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇంకా ఇతర వ్యాపారాలు అయిన అక్రమంగా జరిపితే, నిషేదిత వస్తువులు విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అక్రమంగా ఇసుకను తరలించేవారు తమ వ్యాపారాన్ని నిలుపుదల చేసుకోవడం మంచిదని లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ కాగితి జితేందర్ రెడ్డి

## కురుమేడు సెంటర్‌ను పరిశీలించిన ఆర్డిఓ శ్రీరాములు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తీదేడు గ్రామపంచాయతీలో ఈరోజు ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామసభలో సీఎం ఏనుమల రేవంత్ రెడ్డి సందేశం చదివి వినిపించడం జరిగింది. ప్రజాపాలనను కోరుకొని ప్రజా ప్రభుత్వంను ఎన్నుకున్నందుకు మీ అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇచ్చినట్టు గానే ప్రమాణ స్వీకారం రోజున అభయ హస్తం 6 గ్యారంటీల పైలు పై తొలి సంతకం చేసింది మన ప్రభుత్వం అదే సంకల్పంతో మిగిలిన గ్యారంటీలను కూడా నెరవేర్చేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి మన ప్రభుత్వం స్వీకారం చుట్టినదని తెలియజేయడం జరిగింది. ఈరోజు తీదేడు గ్రామంలో 606 ప్రజా పాలన దరఖాస్తులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ హర్షద్, తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అశోక్ కుమార్, ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రమణ, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, అంగనివాడి సూపర్వేజర్, కార్యకర్తలు, ఏఎన్ఎం.రామ లక్ష్మీ, ఆశావర్కర్లు ఎఫ్ ఏ.గంటేల చంద్రయ్య,గ్రామ సంఘబందం అధ్యక్షులు మొరుపోజు రాజేశ్వరి, గంటేల ఇందిరా, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కురుమేడు సెంటర్‌ను ఆర్డిఓ శ్రీరాములు పరిశీలించారు. కురుమేడు గ్రామంలో 761 దరఖాస్తులు వచ్చినట్లు ఎమ్మార్వో శంషుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాటకొండ. రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంపిటిసి కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ పంచాయతీ సెక్రెటరీ ,రెవెన్యూ సిబ్బంది ప్రశాంత్, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. మండల వ్యాప్తంగా 34 గ్రామపంచాయతీలలో అధికారులు పరిశీలిస్తున్నారని ఎమ్మార్వో తెలిపారు. ప్రతి గ్రామంలో ఫారాలు పంపిణీ చేస్తున్నట్లు ప్రజలు తొందరపడవద్దని ఆయన సూచించారు. మీకు ఏమైనా సమస్య ఉంటే అధికారులకు తెలిపాలని, మధ్యవర్తుల నమ్మొద్దని ఆయన అన్నారు. ఎవరైనా ఫారాలను జీరాక్స్ తీసి అమ్మినట్టయితే కఠిన చర్యలు తీసుకుంటామని అయినా హెచ్చరించారు.






# నూతన సంవత్సరంకి ముస్తాబవుతున్న వెంకటేశ్వర స్వామి దేవాలయం

## ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఊరే లక్ష్మణ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శనివారం వెంకటేశ్వర స్వామిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్ గుప్త దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఆలయాన్ని సుందరంగా వివిధ రకాల పూలతో అలంకరిస్తున్నట్లు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈరోజు పనులను పరిశీలించారు. పూజారి పవన్ శర్మ, వ్యాపారస్తులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దెల కృష్ణ, లగ్గోని యాదయ్య, అయ్యప్ప స్వాములు, వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

# యాదాద్రిలో ఆలయ పరిసరాలను పరిశీలించిన దేవాదాయశాఖ కమీషనర్





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి పంచ నరసింహుని సన్నిధిని శనివారం శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవదాయశాఖ కమీషనర్ అనిల్ కుమార్ ఆయనకు మొదటగా ఆలయ అర్చకులు పూర్ణకుంభముతో స్వాగతం పలికారు. స్వయంభుమూర్తుల దర్శనం తదుపరి వేద ఆశీర్వచనము చేసి ఈవో స్వామి వారి లడ్డు ప్రసాదం అందచేసారు. దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణాలను కలియతిరిగి అధికారులతో కలిసి పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు..ప్రధాన ఆలయం వద్ద క్యూలైన్, లడ్డు ప్రసాద విభాగం, ఉత్తర వైపు మాడవీధి తదితర వాటిని పరిశీలించి భక్తులు కావాల్సిన మౌలిక వసతులు, యాదాద్రి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శన భాగ్యం కలిగే విధంగా చర్యలు చేపడతున్నట్లు తెలిపారు. కొండపై ఆలయ సన్నిధిలో దర్శనము కోసంవేచి ఉండే క్యూలైన్లలో, గదులు,శౌచాలయలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పలు వసతులు కల్పించనున్నట్లు దేవదాయ శాఖ కమీషనర్ కొండ పై ఆలయ ఈవో కార్యాలయంలో మీడియా సమావేశంలో తెలియజేశారు. దర్శనానికి వచ్చిన సమయంలో వారి వెంట ఆలయ ఈవో రామకృష్ణ రావు, డీఈవో భాస్కర్, ఆలయ అను వంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఏఈఓ రఘు, శ్రవణ్, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి దయాకర్ రెడ్డి ఉన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచ నారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 30,95,017. యాదాద్రి శ్రీ లక్ష్మి స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కృష్ణ ఆదిత్య ఐఏఎస్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలంగాణ మెంబర్ అండ్ కన్వీనర్ వీరికి అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా రాజన్ బాబు ప్రసాదం అందజేశారు.

## నకిరేకల్ పట్టణంలో


# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



నకిరేకల్, మేజర్‌న్యూస్ ః కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని తెలియజేస్తూ ప్రతి గ్రామం , పట్టణంలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శనివారం నకిరేకల్ పట్టణంకు చేరుకుంది. ఈ యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పేదలకు మౌళిక సధుపాయాల కల్పన కోసం ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు, పీయం ఆవాస్ యోజన కింద పేదలకు ఇంటి నిర్మాణం, సురక్షిత మంచినీరు, పీయం జన్‌దన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీయం స్వానిధి యోజన, పీఎం జన ఆరోగ్య యోజన, పీఎం ముద్ర యోజన, సుకన్య సంమృద్ధి యోజన, గరీబ్ కళ్యాన్ యోజన పథకాల అమలు గురించి సంబందిత అధికారులు వివరించారు. లబ్ధిదారులచేత తమ అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీను గౌడ్, ఎల్‌డీఎం శ్రమిక్, నోడల్ అఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ కె జగదీశ్ కుమార్, గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మక్కడ కాంత్రి కుమార్, ఇండియన్ గ్యాస్ అధికారి కృష్ణమూర్తి పట్టణ భాజపా నాయకులు వనం వేణు, మైల శ్రీనివాస్, కారంగి నాగరాజు, పురుశోత్తం, శరత్, వంగూరి సైదులు, కోల్లూరి జానయ్య పాల్గొన్నారు.

# బీఎస్పి మండల అధ్యక్షులుగా

# నిమ్మనగోటి పరమేష్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః శాలిగౌరారం మండలం గురజాల గ్రామానికి చెందిన నిమ్మనగోటి పరమేష్ శాలిగౌరారం మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన నియోజక వర్గం అధ్యక్షులు కే.బి రాజుకు దన్యవాదాలు తెలిపారు.

సూర్య



## ప్రజాపాలన మీటింగ్, కాంగ్రెస్ పార్టీ మీటింగ్ లా కనిపిస్తుంది



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ పథకాల గ్రామ సభలు పార్టీ మీటింగ్ లా ఉన్నవి. ఇట్టి గ్రామ సభలు అధికారుల సమక్షంలో జరగవలసిన సభలో సభావేదికలపై పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు వేదికపై, అధికారులతో సహా కూర్చోవడం, గౌరవ ఎమ్మెల్యే ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం, వారితో పాటు పార్టీ ముఖ్య అధికారులు కూడా కూర్చోవడం విడ్డూరంగా ఉంది. స్పెషల్ ఆఫీసర్స్, మండల అధికారులు కూడా అదే వేదిక పైన కూర్చోవడంతో గ్రామ సభల్లో ఎవరికి అప్లికేషన్ ఇవ్వాలో, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖకా లేక ముఖ్య నాయకులకు ఇవ్వాలో అయోమయంలో ప్రజలు ఉన్నారు. గ్రామ పాలన పారదర్శకంగా జరగాలని అధికారులు ప్రోటోకాల్ పాటించాలి.

## ఎంఎల్ఎ గెలుపు కోసం పోరాడినాను

### - ఎంపి టికెట్ నాదే

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి



యాదాద్రిభువనగిరి సూర్యప్రతినిదిఃగత శాసన సభ ఎన్నికలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా పోరాడినాను అని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా తనకు టికెట్ కేటాయించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాటలాడుతు గత ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటి చేస్తాను అంటే బీఆర్ఎస్ పార్టీ హైకమాండ్ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,కెటిఆర్,కవిత తనను పిలిచి మాటలాడడం జరిగినదని,అందుకే ఎంపి టికెట్ తనకే ఇవ్వాలని తెల్పారు.తాను రాజకీయంగా చాలా సీనియర్‌ను అని భువనగిరి పార్లమెంట్ మొత్తంలో తన క్యాడర్ ఉన్నదని తెల్పారు.అందుకు తనకే ఎంపి టికెట్ ఇవ్వాలని అన్నారు.

## అర్హత గల లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకోవాలి

### తహసిల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రజలకు అందించే 6 గ్యారంటీ పథకాలకు అర్హత గల లబ్దారులందరూ దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని పెదనెమిల,కొత్త తండా, వెంకేపల్లి, చిల్ప కుంట్ల గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలలో పాల్గొని మాట్లాడారు. ప్రజలకు పథకాల అమలును గురించి వివరించి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలనే సూచనలు అందించారు. ప్రతి ఒక్కరికి దరఖాస్తు ఫారం లు అందజేయబడతాయని లేనియెడల ఉన్న దరఖాస్తు ఫారాలను జిరాక్స్ తీసుకోవచ్చని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి, జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి,ఎంపీడీవో ఇందిరా, సర్పంచ్‌లు మరాటి రామస్వామి, మాతంగి సోమనసమ్మ, కొంపెల్లి రామ్ రెడ్డి, ఎంపీటీసీ చురుకంటి జానమ్మ, ఆయా శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## అయ్యప్ప మాలదరులకు అన్నదానం చేసిన మాజీ కో-ఆప్షన్ సభ్యులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణ కేంద్రంలో శనివారం మునుగోడు మాజి కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్ అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అయ్యప్ప మాల దారులకు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కులమత బేధాలు లేకుండా అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లావుద్దీన్ యం. డి గౌస్ ఉమర్, కొంపల్లి, చీకటి మామిడి సర్పంచ్‌లు జాల వెంకన్న తాటికొండ సైదులు, చెరుకుపల్లి వెంకన్న అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## పవర్లూమ్ కార్మికులకు ఇంటి స్థలం ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

### వర్కర్ టు ఓనర్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో పవర్లూమ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక కోటా ద్వారా 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపెల్లి సత్తయ్యలు తెలిపారు. శనివారం తెలంగాణ పవర్ లుం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పద్మనగర్ ఏరియా కమిటీ సమావేశం పద్మనగర్ మార్కండేయ గుడి దగ్గర జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య రాష్ట్రవ్యాప్తంగా పవర్లూమ్ కార్మికులు లక్ష మంది పైగా ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో ఎక్కువమంది సొంత ఇల్లు లేక అద్దె ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది యజమానులు వేసిన షెడ్లలో నివాసం ఉంటూ రోజుకు 14 గంటలు పని చేస్తున్నారు. చేసిన కష్టానికి తగిన ఫలితం రాక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారింది. అప్పుల బాధలతో అనేక ఇబ్బందులు పడుతున్న పవర్లూమ్ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం కార్మికుడిని యజమాని చేయాలని వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రకటించి సిరిసిల్లకే పరిమితం చేసిందని, ఆ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖలకు ఉపయోగపడే వస్త్రాలన్నింటిని రాష్ట్రంలో కార్మికుల చేత చేయించి ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రయత్నం చేయాలని కోరారు. టెక్స్‌టైల్స్ అఫరల్ పార్క్ నిర్మాణం వెంటనే పూర్తిచేసి ఉపాధి కల్పించాలని, పవర్లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి ఈఎస్ఐపిఎఫ్ ప్రమాద బీమా సౌకర్యం పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. త్రిఫ్ట్ పథకాన్ని చేనేత కార్మికుల తరహాలో పవర్లూమ్ కార్మికులకు కూడా డబుల్ డబ్బులు ఇవ్వాలని కోరారు. పద్మనగర్ ఏరియా అధ్యక్షుడు గంజి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి యోగానందం పద్మనగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య కోశాధికారి వై ఆంజనేయులు, షేక్ జానీ సురేష్, గంజి చంద్రయ్య, వెంకన్న, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




రామన్నపేట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఇచ్చినని, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్ని, అనంతరం, రామన్నపేట పట్టణ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాని, ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి మాట్లాడారు. 3 తేదిన ఫలితాల రాగానే 07 తేదీరోజున ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసిన వేంటనే 48 గంటల్లోనే మహిళాలకు ఉచిత బస్సు సౌకర్యం,రాజీవ్ ఆరోగ్య పథకం కింద 10 లక్షలకు పెంపు స్కీమ్ లను అమలు చేశారని, ఆయన అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల లోపే అభయహస్తం గ్యారంటీలను దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నామని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని అప్పుల పాలన చేశారని, గడిసిన 10 సంవత్సరాలో రేషన్ కార్డులు లేవని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. భువనగిరి - చిట్యాల రోడ్డును త్వరలో డబుల్ రోడ్డు చేసుకుందమని,తను మీ సేవకుడిగా ఉంటానని అన్నారు.పిల్లాయిపల్లి, ధర్మరెడ్డి కాలువను 1 సంవత్సరాలో పూర్తి చేసుకుందమని, ఈ డిసెంబర్ నుండి వచ్చే డిసెంబర్ వరకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, తిరిగి రామన్నపేటను నియెజకవర్గ కేంద్రం చేపట్టడానికి కృషి చేస్తానని, రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ని100పడకలుచేసుకుందమని, ఈ ప్రాంతం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి, పట్టణ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ఎంపిటిసి సభ్యులు ఎండి రెహన్, వనం హర్షని చంద్రశేఖర్, గుత్తా నర్సింహ్మారెడ్డి, మాడూరి జ్యోతి రామచంద్రరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఖదీర్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీలకు 6 వార్డులో శ్రీకారం

హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీలకు శ్రీకారం మూడవరోజు కార్యక్రమంలో భాగంగా 6వ వార్డ్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ గౌని సుధారాణిరాజా రమేష్ యాదవ్. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లిరాజా రమేష్ యాదవ్  మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి అందేలా కృషి చేయాలనీ మరియు అదే విధంగా ఈ కార్యక్రమం వచ్చే నెల 6వ తారీకు వరకు ఉంటుంది కావున ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వీరారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు కుక్కడాల ఆంజనేయులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి వెంకట్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు మజార్,నామని సుధాకర్, మజ్జిగపు అశోక్ రెడ్డి, చేరుపల్లి ముత్యాలు, పాంపాటి శ్రీను, కొమ్మనబోయిన రఘు, కాసర్ల గిరి, హరిబాబు, నరసింహ, ప్రకాష్, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# 8వ వార్డులో అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ

### - కౌన్సిలర్ పంగరెక్క స్వామి




భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అభయహస్తం పథకంలో భాగంగా మూడవ రోజు భువనగిరి పట్టణంలోని 8వ వార్డులో వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి ఆద్దర్యంలో ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ మాటలాడుతు కాంగ్రేస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ "ఆరు గ్యారంటి "పథకాలను వార్డులోరి ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాపాలనను తీసుకురావడం చాలా మంచి నిర్ణయం అని అన్నారు. ప్రభుత్వం ఏర్పాడిన వెంటనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం,ఆరోగ్య శ్రీ కింద రూ॥10లక్షలు కేటాయించడం చాల మంచి పథకాలు అని కోనియాడినారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయంలో ప్రజాపాలనను ప్రజల చెందకే తీసుకుపోవడంతో గ్రామాలు అబివృద్ది చెందుతాయని,వ్యక్తులు అబివృద్ది చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమములో కో-అప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్,లక్ష్మి, ధనలక్ష్మి,ప్రజా ప్రతినిధులు,అధికారులు,ప్రజలు పాల్గోన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో "ప్రజా పాలన"లో భాగంగా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎంతో ఉత్సాహభరితంగా దరఖాస్తులు అందజేసేందుకు గ్రామ సభలకు వస్తున్నా రని తెలిపారు. అర్హులైన వారు పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అభయ హస్తం ప్రత్యేక అధికారి ఖాజా నజీమ్ అలీ, ఎంపీడీవో లాజర్, సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీటీసీ నీతా రమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న,మాజీ సర్పంచ్ కందిమల్ల రేణుక శిశుపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ నూతి సత్య శ్రీ వెంకటేష్, కందిమల్ల జైపాల్ రెడ్డి, ఎస్ఎంసి వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, కొనేటి యాదగిరి, ఏర్పుల నర్సింహా, అజిత్ రెడ్డి, తెల్సూరి సైదులు ఆర్ఐ మల్లికార్జున్ పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణం కోసం 2 లక్షల విరాళం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఆంజనేయస్వామి ఆలయంనకు ఇటుకులపహడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ ఎంగిలి రామకృష్ణ గౌడ్ 2 లక్షల రూపాయలను సర్పంచ్ గాయం నికోల్ రెడ్డి, ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆద్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విరాళం అందజేసిన రామకృష్ణ గౌడ్‌ను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసాని నాగయ్య, నాయకులు బెల్లి వీరభద్రం, బాపాని అంజయ్య, చివుట సైదులు, అంబటి రమేష్‌లు ఉన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ సర్పంచ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీకి విచ్చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను, రామన్నపేట పట్టణ మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు జింకల ప్రభాకర్, చోల్లేటి పాండురంగ చారి, బిక్షం, నందు పాల్గొన్నారు.



# ఎస్వీ విద్యాసంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు దాతృత్వం



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : ఎస్వీ విద్యాసంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గతంలో ఎస్వీ విద్యాసంస్థల్లో పనిచేసిన ఆంజనేయచారి మరణించాడు. మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో రూ. 50 వేల చెక్కును కుటుంబానికి అందజేశారు. మృతుడి సంతానానికి తమ విద్యా సంస్థల్లో డిగ్రీ వరకు ఉచితంగా విద్యా బోధన అందిస్తామన్నారు. ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 100 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు అనుమతి

### కలెక్టర్ వెంకట్రావు, ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో రెవిన్యూ, మునిసిపల్, వైద్య శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించారు. డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సూర్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ఎంపీడీఓ విజయశ్రీ, తహశీల్దార్ సాయిగౌడ్, సూపరిండెంటెంట్ దశరథ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామ సభను పర్యవేక్షించిన నకిరేకల్ ఎంపీపీ

నకిరేకల్, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల అమలులో భాగంగా చందుపట్ల గ్రామంలో నిర్వహించే గ్రామసభలో నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పాల్గోన్నారు. మండల ప్రభుత్వ అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరితి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. 6 తేదీ వరకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గ్రామ పంచాయితీలో ధరఖాస్తు చేసుకోంచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎంపీడీఓ, పంచాయతి కార్యద ర్శి, ఇతర ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఘనస్వాగతం

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ః ఆలేరు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రభుత్వ విప్ గా నియామకమై మొదటి సారి శనివారం తుర్కపల్లి మండలానికి విచ్చేసిన బీర్ల ఐలయ్యకు ఘనస్వాగతం పలికిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాడర్ మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీకి వచ్చిన బీర్ల ఐలయ్య ను భారీ క్రేన్ తో గజమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక జే ఎం గార్డెన్స్ లో జరిగిన ఆత్మీయ సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలిసి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీర్ల ఐలన్న నాయకుడిగా కాకుండా ప్రజా సేవకుడిగా ఆలేరు నియోజకవర్గం ప్రజల్లో చిర స్థాయిగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు గుడిపాటి మధు సూధన్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షురాలు ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : క్యాంప్ ఆఫీసులోకి అడుగిడిన శుభసందర్భంగా ఎమ్మెల్యే పద్మావతికి స్థానిక జర్నలిస్టులు శుభాకంక్షలు తెలిపారు. జర్నలిస్టులంతా కలిసి ఎమ్మెల్యే పద్మావతికి పుష్పగుచ్ఛం అందించి సుపరిపాలన జరగాలని శుభాకాంక్షలు తెలిపారు. గింజల అప్పిరెడ్డి, నరేందర్, శ్రీనివాసరావు, మల్లిఖార్జున్, హరినాథ్, శ్రీనివాసరావు, టీవీ5 శ్రీను, వాసు, మల్లం వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, దశరథరెడ్డి, రాము, మల్లిఖార్జున్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నారాయణపురం రోడ్డుకు మరామత్తులు చేపట్టాలి

### సిపిఎం మండలకార్యదర్శి బెల్లంకొండ

నడిగూడేం,మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నారాయణపురం రోడ్డు గుంతలమయంగా మారిందని బిటీ రోడ్డు వేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ శనివారం ప్రజా పాలన గ్రామ సభ లో ఎంపిడిఓ ఇమాం కు వినతి పత్రం అందజేసారు. వల్లాపురం,సిరిపురం గ్రామాల ప్రజలు ఈ రోడ్డు నుండే మండల కేంద్రానికి నిత్యం రాక పోకలు కొనసాగిస్తున్నారని రోడ్డు సరిగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వినతి పత్రం లో పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతీష్,శ్యాంసుందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సతీష్, వెంకన్న, రామి రెడ్డి,లింగా రెడ్డి,పుల్లయ్య,అంజయ్య,కనకా రెడ్డి పాల్గొన్నారు.

# సాయి పబ్లిక్ స్కూల్‌లో ఆకట్టుకున్న నూతన సంవత్సరం ముందస్తు వేడుకలు

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం మండల కేంద్రం లోని సాయి పబ్లిక్ స్కూల్ లో నూతన సంవత్సరం ముందస్తు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా ప్రిన్సిపల్ బుస్సా సుళోచన మాట్లాడుతు విద్యార్దులు పాత సంవత్సరం అపజయాలు వీడి కొత్త సంవత్సరం లో కొత్త ఆశలతో ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. విద్యార్దుల తల్లి దండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, సైదులు, హర్ష, లక్ష్మి,రమ్య, మల్లిక,హనిఫా,వైదేహీ, రజియా,నాగమణి,భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాలు అందజేస్తాం

## మునుగోడు జెడ్పీటీసీ నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్

## ధరఖాస్తు ఫారాలు ఎవరు కూడా కొనుకోవద్దు జెడ్పీటీసీ నారాబాయిన స్వరూప రాణి



మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాలు అందజేస్తాం అని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్మన్ మరియు మునుగోడు జెడ్పీటీసీ నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్ అన్నారు. శనివారం మండలంలోనీ చోల్లేడు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపా రాణి మాట్లాడుతూ గ్రామాలలో కొంతమంది తెలియక ధరఖాస్తు ఫారాలు కొనుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందని దయచేసి ఎవరు కొనుక్కోవద్దని సూచించారు. ప్రభుత్వ అధికారులు మీ దగ్గరకు వచ్చి ఉచితంగా అందజేస్తారని తెలిపారు. మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే అధికారులు వచ్చి మీ దరఖాస్తులు స్వీకరిస్తారని తెలియజేశారు. ఇచ్చిన అన్ని హామీలు త్వరలోనే అమలు అవుతాయి, లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు ప్రజలకు గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనిగల మహేశ్వరి, ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, ఉప సర్పంచ్ గోదాల శంకర్ రెడ్డి, సూపరిండెంట్ మేకల విజయ భాస్కర్, ఆర్.ఐ నాగరాజు, పులిపాల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాడగోని నరసింహ గౌడ్, అర్‌డబ్ల్యూఎస్ ఏఈ మణిదీప్, ఏపీవో శ్రీను, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని బీర్ల ఐలయ్య, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని కోరారు. వీరి వెంట ఎంపీపీ శ్రీశైలం, ఎంపీటీసీ మోహన్ బాబు, ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# అక్కడికక్కడే సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని పలువురు నాయకులు, ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యే పద్మావతిని కలిసేందుకు కోదాడకు వచ్చారు. అప్పుడే



ఇంటి నుంచి బయటకు వస్తున్న పద్మావతి వారిని పిలిచి వివరాలడిగి తెలుసుకున్నారు. అక్కడిక్కకడే సమస్యలపై ఎమ్మెల్యే పద్మావతి స్పందించారు. ఆయా సమస్యలపై వినతి పత్రాలను పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

# కోటి శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శ్రీ హనుమద్దీక్షా పీఠమ్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామిజీ వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో తిరుమల తిరుపతి దేవస్థానము సౌజన్యంతో కోటి శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం రేపు ఉదయం 7 గం.ల నుండి మ.1గం.ల వరకు. ఎస్.వి.యూనివర్సిటీ తిరుపతిలో లోకకల్యాణతం నిర్మావహిన సంకల్పం చేశారు. “హిందు ధర్మం” టీవీ ఛానల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడును. తిరుమల రాలేము అనే బాధ లేకుండా, భక్తులు తమ పేరు, గోత్రము, అడ్రెస్ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన సైట్, పూర్తి వివరాలకు dharmasamsthapana.in వెబ్‌సైట్‌లో నమోదు చేయగలరు. వాట్సప్ నెంబర్ 7207377987. ఈ దైవ కారక్రమం ప్రచారంలో భాగంగా కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కరపత్రాలను యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీ నరసింహచార్యులుతో ఆవిష్కరింపజేశారు.

# హై వోల్టేజ్ నుండి విముక్తి కల్పించిన ఎమ్మెల్యే



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంపటి గ్రామం మీదుగా హై జంక్షన్ కరెంట్ లైన్ వేసి దాదాపు 40 సంవత్సరాలు అవుతుంది. అప్పట్లో గ్రామస్తులు వేయవద్దని వారించిన ఎవరు పట్టించుకోలేదు. 15 సంవత్సరాల క్రితం ధర్మారం సోమయ్య బట్టలు ఆరేస్తుండగా విద్యుదా ఘాతానికి గురై అక్కడికక్కడే మరణించాడు. అయినా ఇప్పటివరకు ఏ అధికారి పట్టించుకోలేదు. గత ప్రభుత్వాలకు, గతంలోని వివిధ పార్టీల ఎమ్మెల్యేలకు ఎన్నోసార్లు గ్రామ ప్రజలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఎవరు ఆ హైజంక్షన్ కరెంటు లైన్‌ను తీయించలేక పోయారు. ప్రస్తుత తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు తెలియజేయగానే 3 రోజుల వ్యవధిలోనే గ్రామం మీదుగా వెళ్లిన హై జంక్షన్ కరెంట్ లైన్ ను తీయించారు. దీంతో గ్రామంలోని సామాజిక కార్యకర్త పుల్లూరు శ్రీనివాస్, పుల్లూరు సోమయ్య, గ్రామ యువకులు, పెద్దలు, మహిళలు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

# లోయోలా టెక్నో స్కూల్లో నమూనా శాసనసభ సమావేశాలు

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలో లోయోలా టెక్నో స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులచే నమూనా శాసనసభ సమావేశాలు నిర్వహించడం జరిగింది.



శాసనసభలో సమావేశాలు ఏ విధంగా జరుగుతాయి అనే దానిపై విద్యార్థి విద్యార్థులు కళ్లకు కట్టినట్టు స్పీకర్ పాత్ర ముఖ్యమంత్రి పాత్ర మంత్రులుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలుగా విద్యార్థిని విద్యార్థులు తమ తమ పాత్రలను పోషించారు చట్టాలు ఏ విధంగా రూపొందుతాయి,అసెంబ్లీ లో ప్రజా ప్రతినిధులు ఏ విధంగా తమ నియోజకవర్గం సమస్య లను ఏల ప్రస్థావిస్తారు. వివిధ రకాలైన సమస్యల పై ఏ విధంగా చర్చిస్తారు. అనేదానిపై సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎన్ ఎఫ్ సుందర్ రాజు, ప్రిన్సిపాల్ ఎండీ జమీరుద్దీన్ డైరెక్టర్స్ కిరణ్, వెంకన్న, శ్రవణ్, ఉపాధ్యాయులు జానకి, లక్ష్మి, మధు, ఉష,సాలెహ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డులో అభయహస్త కార్యక్రమం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీలో 9వ వార్డులో ప్రజా పాలన పాలన కార్యక్రమంలో భాగంగా అభయస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్రజలు అభయహస్తం కార్యక్రమాలో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొవడంలో ఏమైనా సమస్యలు ఉన్న అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆరు గ్యారెంటీ స్కీములు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, ఏర్పుల పరమేష్, గంట్ల శ్రీనివాస్ రెడ్డి, ఎస్కే ఇబ్రహీం సళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కాపర్తి పాఠశాలను పరిశీలించిన వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు సమస్యలను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం దృష్టికి విద్యా కమిటీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ తీసుకెళ్లగా వెను వెంటనే పాఠశాలకి ఎమ్మెల్యే విచ్చేసి పాఠశాల ప్రహరీగోడ, వంటశాల షెడ్డు, మరుగుదొడ్లను పరిశీలించి అతి త్వరలో పాఠశాల సమస్యలను పరిష్కరిస్తాను అను హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, చిన్న మల్లయ్య, చంద్రకాంత్, గంట్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మాతంగి బసవయ్య



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మాతంగి బసవయ్య నియామక ఉత్తర్వులను ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా అందజేశారు. జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, టీపీసీసీ ప్రచార కార్యదర్శి కెఎల్‌ఎన్ ప్రసాద్, షేక్ ముస్తఫా పాల్గొన్నారు.

# ఆధార్ కార్డు సవరణలు అవసరం లేదు

### – మున్సిపాల్ కమీషనర్ బి.నాగిరెడ్డి



భువనగిరిటౌన్  మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషాత్మకంగా చెపట్టిన అభయ హస్త పథకంలో భాగంగా "ఆరు గ్యారంటి"పథకాలకు ప్రజలు అధార్ కార్డు చిరునామ మార్పు,పుట్టిన తేదిల మార్పులను మార్చుటకు పెద్ద సంఖ్యలో ఆధార్ కేంద్రాలకు పోవడం అవసరం లేదని భువనగిరి మున్సిపాల్ కమీషనర్ బి.నాగిరెడ్డి తెల్పారు. రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడడంను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి సవరణలు అవసరం లేదని తెల్పారు.ఇట్టి విషయంలో ప్రజలు ఎవరు ఇబ్బందులు పడకుడదని,అన్ని కేంద్రాలలో ధరఖాస్తులను స్వీకరించబడుతాయని తెల్పారు.

### సమిష్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# నిత్యావసర వస్తువుల పంపిణీ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నీర్నెముల గ్రామంలో గ్రామానికి చెందిన చిప్పలపల్లి మధు మృతి చెందారు. వారికీ ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు భార్య ఉన్నారు. వారు నిరుపేద కుటుంబం అయినందున వారికి  సమిష్టి ఫౌండేషన్ ముఖ్య సభ్యులు జెట్టి శివ ప్రసాద్ మన సమిష్టి ఫౌండేషన్‌కి సమాచారం అందించారు. శనివారం 25 కేజీల బియ్యం, 14 రకాల నిత్యావసర వస్తువులు కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నోముల స్వామి, ముత్యాల నవీన్, రాములు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### దర్యాప్తు చేస్తున్న చింతపల్లి ఏఎస్ఐ చంద్రారెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. గుంటూరు జిల్లాకు చెందిన కందుల మురళీకృష్ణ 30 జెస్సి అనే ఓ మహిళతో కలిసి హైదరాబాద్ నుండి శుక్రవారం స్కూటీ వాహనంపై గుంటూరు వెళుతుండగా మార్గమధ్యలో వింజమూరు సమీపంలో స్కూటీ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మామ. గంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి పోలీసులు తెలిపారు.

# వ్యక్తి పై దాడి

### కేసు నమోదు చేసిన చింతపల్లి పోలీసులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రం చెందిన ఓ వ్యక్తిపై నలుగురు వ్యక్తులు దాడి చేసి గాయపరచిన ఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన  వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అయితమౌని వెంకటయ్య శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో చింతపల్లి ఎక్స్ రోడ్ నుండి గ్రామానికి వెళుతుండగా మార్గం మధ్యలో చింతపల్లి గ్రామానికి చెందిన కృష్ణవేణి అనే మహిళతో మాట్లాడుతుండగా, ఇదే గ్రామానికి చెందిన యాచారం. శ్రీను అతని అల్లుడు శివ, బావ శ్రీను, యాచారం సత్తయ్యలు రాడుతో దాడి చేయగా తలకు చేతులకు బలమైన గాయాలు అయ్యాయి. భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చంద్రారెడ్డి తెలిపారు.

### మండల ప్రజలకు అందుబాటులోకి

# ముత్తూట్ ఫైనాన్స్ సేవలు

### తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల ప్రజలకు ముత్తూట్ ఫైనాన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ముత్తూట్ ఫైనాన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ ఆఫీస్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సమయంలో జిల్లా కేంద్రానికి వెళ్లకుండా సమీప దూరంలో గల మండల కేంద్రంలోనే తమ అవసరాలను తీర్చుకునేందుకు ఈ ఫైనాన్స్ ఆఫీస్ ఉపయోగపడుతుందని అన్నారు. అందుబాటులో గల ఫైనాన్స్ ఆఫీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆఫీసర్స్ లక్ష్మీనారాయణ, శ్రీపాద అనిల్ కుమార్, స్థానికులు మారగాని వెంకట్ గౌడ్, పగిళ్ల అశోక్ రెడ్డి, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు కృషి

### ఎమ్మెల్యే పద్మావతి క్యాంప్ ఆఫీసులోకి ప్రవేశం



కోదాడ, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో సుపరిపాలనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా భాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి క్యాంప్ ఆఫీసులోకి ప్రవేశించారు. వేదపండితుల సమక్షంలో పూజలు నిర్వహించారు. వెంటనే ప్రజల నుంచి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మంగమణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. నాయకులు, ప్రజలు, జర్నలిస్టులంతా కలిసి ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రం పరిశీలన

### కలెక్టర్ వెంకట్రావు, ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : 17వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తుల కేంద్రాన్ని ఎమ్మెల్యే పద్మావతి పరిశీలించారు. దరఖాస్తు ఫారాలు నింపలేని వారికి అధికారులు సహాయం చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కలెక్టర్ వెంకట్రావు కేంద్రాన్ని పరిశీలించారు. ఆర్డీఓ సూర్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, కౌన్సిలర్లు బత్తినేని హనుమంతరావు, కందుల కోటేశ్వరరావు, వార్డు ఇన్‌చార్జి దాదావలి, ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# యువ కవికి సన్మానం

గుండాల, మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని తుర్కల షాపురం గ్రామానికి చెందిన యువ కవి మహేందర్ జవ్వాజి కి హైదరాబాద్ రవీంద్రభారతిలో దివ్యాంగుల సేవ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా అంగవైకల్యం తనకు అడ్డుకాదంటూ వ్యాసాలూ, కవిత్వం రాస్తూ ప్రసంశలు పొందిన సందర్భంగా దివ్యాంగుల సేవ సంఘం వరంగల్ ఆధ్వర్యంలో ఉత్తమ రచయిత అవార్డును శనివారం పిర్జాదిగూడ కార్పోరేటర్ కౌడే పోచయ్య కార్యక్రమ ముఖ్యాథిది బల్మూరి సుమాన్ రావులు ప్రశంస పత్రం, మెమోంటో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సేవ సంఘం ప్రధాన కార్యదర్శి అన్న మహేష్, తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తి కొండ కిరణ్, మున్న, సయ్యద్, మధార్ పాష, జే. ఐలయ్య, వినోద్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన ద్వారానే సంక్షేమ పథకాలు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 6 గ్యారెంటీల ప్రజాపాలన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు ఈ నెల 28 నుండి ప్రారంభమైన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల కార్యక్రమాన్ని శనివారం రాయినిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో ఎమ్మార్వో బండ కవిత, ఎంపీ ఓ షేక్ మౌలానా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దోసపాటి స్వరూప భిక్షం, ఎంపీటీసీ బల్దురి సందీప్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామంజి గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండు సాంబయ్య, ఉప సర్పంచ్ వీరప్రసాద్, అమరారపు ప్రసాద్, అమరారపు కరుణాకర్, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత పూర్తి అవగాహనతో జాగ్రత్తలు తీసుకోవాలని నేరేడుచర్ల ఎస్సై పరమేష్ కోరారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, కోదాడ డి.ఎస్.పి ప్రకాష్, సీఐ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్ల ఎస్సై పరమేష్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలు, డ్రగ్స్, మత్తు మందులు, గంజాయి నిషేదం, సోషల్ మీడియా పైన, మహిళలు, పిల్లల భద్రత గురించి పోలీస్ కళా బృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నేర్పాటు చేశారు. అనంతరం పోలీస్ కళాబృందం చేత షీటీమ్స్, మహిళల భద్రత రక్షణ 100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాలు, పిల్లల పైన సోషల్ మీడియా ప్రభావం, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, స్థానిక కౌన్సిలర్ అమరారపు లలిత భరత్, కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపల్ మురారి శెటిట రమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయి

### జడ్పీటీసి నరసయ్య

నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః నేరేడుచర్ల మండలం సోమారం, దాచారం గ్రామాలలో శనివారం జరిగిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో జడ్పీటిసి రాపోలు నరసయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరు ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఈ నెల 28 నుంచి జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జ్యోతి పద్మ,డి. రఘు, తాసిల్దార్ సైదులు, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీవో విజయ కుమారి, ఏఈ శ్రీనివాసు, సబ్ ఇంజనీర్ గురువయ్య, సర్పంచులు వాడపల్లి రమణ,నగేష్, రెడపంగా సుశీల నాగయ్య, ఎంపీటీసీ మధురవాణి,ఏఎస్ఐ సైదులు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, విఏఓలు గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు.శనివారం నాడు ఆయన యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో నిర్వహించబడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించి కౌంటర్లను, దరఖాస్తులు ఏ విధంగా పూరించి ఇస్తున్నారు దరఖాస్తులను రిజిస్టర్లలో నమోదు విధానాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తుకు తప్పని సరిగా రసీదు అందచేయాలని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వలేకపోయిన వారికోసం గ్రామపం చాయతీ కార్యాలయాలలో ఈనెల 6వ తేదీ వరకు ప్రత్యేక కౌంటర్ ద్వారా దరఖా స్తులు స్వీకరించాలని తెలిపారు. కార్యక్రమాలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఎంపీపీ శ్రీశైలం, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కవిత, వార్డ్ మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆయన యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 11వ వార్డులో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలిం చారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ నాగరాజు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్, టీం లీడర్ నవీన్ గౌడ్, అధికారులు ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు పరిష్కరించుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు

నల్లగొండ జిల్లా బ్యూరో



శనివారం నాడు జాతీయ లోక్ అదాలత్ జరిగినది. ఈ లోక్ అదాలత్ లో నల్లగొండ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ వ్యాప్తంగా గల అన్ని కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్లు రాజికి అర్హమైన కేసులను కక్షదారులు పరిష్కరించుకోమని తమ యొక్క సమయాన్ని డబ్బును ఆదా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి, మొదట అదనపు జిల్లా జడ్జి బి. తిరుపతి, ఫ్యామిలీ జడ్జి డి. దుర్గాప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి డివిఆర్ తేజో కార్తిక్, ఎన్ రఘుపతి, ప్రెసిడెంట్ భార్ అసోసియేషన్ నల్లగొండ, జే రవికుమార్, సెక్రటరీ బార్ అసోసియేషన్ నల్లగొండ ఇతర న్యాయవాదులు, పోలీసుల యంత్రాంగం, వివిధ బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్లో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సివిల్, క్రిమినల్ 19209 కేసులు, ఫ్రీ లిటిగేషన్ కేసులు, బిఎస్ఎన్ఎల్, ఎలక్ట్రిసిటీ 943, మోటర్ వెహికల్ కేసులు 109 కేసులు పరిష్కారమైనాయి. భీమా కంపెనీలు రూపాయలు 4,87,61,900 నష్ట పరిహారంగా అందజేశారు.

# ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి



చివ్వెంల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని శనివారం సూర్యాపేట ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం బాలెం లా గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని ప్రజాపాలన సభలు నిర్వహిస్తున్నామని ప్రజలు చేరువయ్యేందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినటువంటి ప్రజాపాలన కార్యక్రమంలో మండలంలో అర్హులైన వారందరికీ పథకాలను సద్వినియోగం చేసుకునేలా చూడానలన్నారు. ప్రజల విజ్ఞప్తులను స్వీకరించేందుకు గ్రామాల్లో ప్రతి వార్డులో కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రజాపాలన యొక్క దరఖాస్తు ఫారములు కౌంటర్ వద్ద ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వివిధ ప్రజా ప్రతినిధులు, వార్డు మెంబర్లు, కరెంట్ డిపార్ట్మెంట్ ఏఈ, వ్యవసాయ అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల అధికారులు, ఆశావర్కర్లు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటిలోనే సంక్షేమ పథకాలను నేరుగా అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

★ ప్రజల వద్దకే ప్రజాపాలన కార్యక్రమము

★ అన్ని రంగాలలో భువనగిరి నియోజక వర్గంను అభివృద్ధి పరుస్తా

★ గత బీఆర్ఎస్ పాలనలో అంత దోపిడిమాయమే

★ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

భువనగిరిరూరల్ మేజర్‌న్యూస్ఃప్రజల ముంగిటిలోనే ప్రజాపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని భువనగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు.భువనగిరి మండల పరిదిలోని ఆనాజిపురం గ్రామములో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమములో ముఖ్య అతిదిగా పాల్గొని ,ముందుగా ప్రజా పాలన కార్యక్రమము ఉద్దేశాన్ని చదివి వినిపించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అభయ హస్తం క్రింద తీసుకుని అమలు చేస్తున్న ఆరు గ్యారంటి పథకాలను పేద ప్రజలకు అందించడమే తక్షణ కర్తవ్యం అని అన్నారు.గత 10సంవత్సరాల కాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడినారని,ఉచిత విద్య,వైద్యం,నిరుద్యోగబృతి ఇవ్వలేదని అన్నారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పనవి కూడ అమలు చేయుటకు ముందుకు సాగుతుందని అన్నారు.ప్రభుత్వ ఏర్పాడిన 2 రోజులలో తెలంగాణ ప్రాంత మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని అన్నారు.ఆరోగ్య శ్రీ కింద అదనంగా 10లక్షలు కేటాయించిన ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం అని అన్నారు.మహలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ॥2500 ఇవ్వడంతో పేద మహిళలు తమ కుటుంబాన్ని నడుపుటకు ఉపయోగపడుతుందని తెల్పారు.200 యూనిట్లు కరెంట్ వాడుకుంటే,వారికి ఉచితంగా అందించడం జరుగుతుందని తెల్పారు.రైతు బరోసా కింద ఎకరానికి రూ॥15వేలు,కౌలు రైతుకు రూ॥12వేలు,చేయూత కింద రూ॥4వేలు నులవారి ఇవ్వడం జరుగుతుందని తెల్పారు.రాష్ట్రంలో ఏ పేద వాడు ఇల్లు లేకుండ ఉండ వద్దు అని ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెల్పారు.ప్రతి ఒక్కరికి ధరఖాస్తులు అందించడం జరుగుతుందని తెల్పారు.రేషన్ కార్డు,ఆధార్ కార్డు జీరాక్సులు,ఒక ఫోటో ధరఖాస్తుకు జత చేసి ఇవ్వాలని కోరారు.ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి వారికి



కావలసిన పథకాలను అందించడమే ముఖ్య ఉద్దేశ్యం అని తెల్పారు.భువనగిరి నియోజక వర్గంనకు సంబందించిన సాగు నీరు,రోడ్లు,వైద్యం,ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖల అధికారులతో సమీక్షించడం జరుగుతుందని తెల్పారు.ఇద్దరు మంత్రులు కూడ మన ఉమ్మడి నల్గోండ జిల్లాకు చెందిన వారేనని తెల్పారు.ఆనంతరం భువనగిరి అసేంబ్లీ నియోజక వర్గ నోడల్ అధికారి ,జిల్లా గ్రామిణాభి అధికారి నాగిరెడ్డి అభయ హస్తంనకు సంబందించిన 5 గ్యారంటి పథకాలను ఏ విధంగా ధరఖాస్తు ఫారంలొ నింపాలో వివరించారు.ఈ కార్యక్రమములో ఎంపిపి నరాల నిర్మాల,మండల స్పెషల్ ఆఫిసర్ శ్రీనివాస్ రావు,ఎంపిడివో నరేందర్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ ప్రేమలత,ఎంపిటిసి కల్పన,వార్డు సభ్యులు ,అధికారులు,ప్రజలు పాల్గోన్నారు.

# నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విజయోత్సవ ర్యాలీ




రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం గెలుపోందిన సందర్భంగా శనివారం మం డల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ సుభాష్ సెంటర్ నుండి గ్రామ పంచాయతీ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజలు ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించిందుకు, ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి పున్న లక్ష్మి జగన్మోహన్, పట్టణ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ఎంపిటిసి సభ్యులు ఎండి రెహన్, కాంగ్రెస్ మండల నాయకులు గంగుల వెంకట్ రాజీరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహా, కాంగ్రెస్ మండల నాయకులు బత్తుల కృష్ణయ్య గౌడ్, ఆకవరపు మధుబాబు, జినుకల ప్రభకర్,పూస బాలకిషన్, గుత్తా నర్సింహ్మారెడ్డి, మాడూరి జ్యోతి రామచంద్రరావు,మందడి రవీందర్ రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి,గంగుల కృష్ణారెడ్డి, వనం చంద్రశేఖర్, పున్న రమేష్, చిల్లర కైలాసం జెల్లా వెంకటేశం, రచ్చ లక్ష్మణ్, గాదె శోభారాణి, ఎండి జమీర్ధోన్, ఎండి అక్రమ్, ఎండి నసార్, సాల్వేరు లింగం, గుండాల సతీష్, కోటా సుధాకర్, మోటే రమేష్, లెంకల ప్రవీణ్, గోలుసుల ప్రసాద్, కోమ్ము శేఖర్, చోల్లేటి పాండురంగ చారి, ఎండి హజార్, మినుములు సందీప్ తదితరులు పాల్గొన్నారు.